MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 255 | గురువారం 3 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-







## ఏమీ చేయలేని వాళ్లే

# శవ రాజకీయాలు



- జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్
- సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేస్తారా
- కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా
- నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారు

అంకుశం ప్రత్యేక ప్రతినిధి చిత్తూరు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని నిలదీశారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని మండిపడ్డారు. కారు కిందపడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఫైర్ అ య్యారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తా రు. కుప్పంలో రెండోరోజు సీఎం చంద్రబాబు పర్యటించారు. కుప్పం ప్రభుత్వ ఆస్పత్రిలో ఇవాళ(గురువారం) ఏపీలోనే తొలి - మిగతా3లో

## ఎన్నికల్లో అసాధారణంగా ఓటర్లు పెరగడంపై ఈసీకి ఫిర్యాదు చేశాం



- ఈవీఎంలపై ఉన్న టెక్నికల్ అనుమానాలపై ఈసీకి వివరించాం
- గత ఎన్నికల్లో చివరి గంటలో పోలింగ్ శాతంపై వివరణ కోరాం
- కేంద్ర ఎన్నికల సంఘం మమ్మల్ని ఆహ్వానించింది.
- వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

## పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం



మంత్రి నిమ్మల రామానాయుడు

“2014-19 మధ్య తెదేపా హయాంలో జలవనరుల శాఖ కింద రూ.70వేల కోట్లు ఖర్చు చేశాం

## డిజిపి హరీష్ కుమార్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్

అంకుశం ప్రతినిధివిజయవాడ : జులై 3



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా హరీష్ కుమార్ గుప్తాను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. డిజిపి ప్రధాన కార్యాలయంలో గురువారం డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో గౌరవించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. అనంతరం ఇరువురు కాసేపు రాష్ట్రంలోని శాంతి భద్రతలపై చర్చించుకున్నారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు పోలీస్ క్వార్టర్స్ కి సంబంధించిన సమస్యలు సిటీలో శాంతి పద్ధతుల అంశం ఇతర అంశాలపై డిజిపితో కేసినేని చిన్ని చర్చించారు

# కాకినాడ ప్రతిష్ట పెంచుతా

## కలలకు పూర్వవైభం తీసుకొస్తా.. ఎస్వీ రంగారావు విగ్రహం సర్కిల్ అభివృద్ధికి చర్యలు


## ప్రభుత్వంతో మాట్లాడి ఎస్వి రంగారావు పేరుమీద అవార్డు

## రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు

అంకుశం ప్రతినిధి కాకినాడ జులై 3

కాకినాడకు కలలో పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని కలలను ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని చంద్రబాబు నాయుడు నారా లోకేష్ నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు కాకినాడ నగరం లోని ఐదు బిల్డింగ్ సెంటర్ వద్ద ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో నటసార్వభౌముడు నటకిరిటి ఎస్వి రంగారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయనతోపాటు ఎమ్మెల్సీ రాజశేఖర్ పాల్గొన్నారు ఆంధ్ర కాపు సద్భావన అధ్యక్షులు వివై దాసు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో - మిగతా2లో





# ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

డిజిటల్ నెర్వ్ సెంటర్‌ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శిం చారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోం దని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానేప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**బనకచర్ల ప్రాజెక్ట్‌పై సీఎం క్లారిటీ...**

బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు తెలుగు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానేప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. రైతులను అన్నివిధాలా ఆదుకునే ప్రభుత్వం తమదని వెల్లడించారు. తమ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని చెప్పుకొచ్చారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని స్పష్టం చేశారు. అనర్హులకు పెన్షన్ తీసేస్తే వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.

**మామిడి రైతుల కష్టాలపై సమీక్ష..**

అలాగే.. మామిడి రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. దిగుబడి పెరిగినందుకే మామిడి ధర తగ్గిందని తెలిపారు. రైతులను ఆదుకుంటాం, కేంద్ర ప్రభుత్వ సాయం కూడా తీసుకుంటామని అన్నారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుట్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని వెల్లడించారు సీఎం చంద్రబాబు.




**వైద్య రికార్డులు డిజిటలైజ్ చేస్తాం..**

ఏపీలోనే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ని కుప్పంలో ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు తెలిపారు. టాటా సంస్థ సహకారంలో వ్యక్తిగత వైద్య రికార్డులను డిజిటలైజ్ చేసేలా డీజీ నెర్వ్ సెంటర్ కార్యకలాపాలు చేపడుతున్నామని తెలిపారు. కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యా ఆరోగ్య కేంద్రాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రారంభిస్తామని చెప్పారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి పీహెచ్సీలు – 13, విలేజ్ హెల్త్ సెంటర్లు– 92లని అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రారంభించామని పేర్కొన్నారు. సకాలంలో రోగనిర్ధారణ, వైద్య నిపుణుల అపాయింట్‌మెంట్, వ్యక్తిగత కౌన్సెలింగ్ తదితర సేవలను డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణులను అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటును తీసుకువస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని వెల్లడించారు. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు, తదుపరి ఫాలో అప్ ఉండేలా డీజీ నెర్వ్ సెంటర్ సేవలు ఉంటాయని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రజా ఆరోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్క చోట చేర్చేలా డిజినెర్వ్ సెంటర్ పనిచేస్తుందని వివరించారు. మొదటి దశలో కుప్పం, రెండో దశలో చిత్తూరు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు డిజిటల్ నెర్వ్ సెంటర్ విస్తరిస్తున్నామని చెప్పుకొచ్చారు. మూడో దశలో ఏపీవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించేలా ప్రణాళిక చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# బాలినేని ప్లాన్ ఏంటీ

**ఒంగోలు :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిపోయారు. అయితే తనకు పట్టున్న ఒంగోలు కార్పొరేషన్ కు చెందిన కార్పొరేటర్లను అయితే తనతో పాటు జనసేనలోకి తీసుకు వచ్చారు. అయితే మరికొందరు కీలక నేతలను పార్టీలోకి తీసుకు రావాలన్న ఆయన ఆలోచన మాత్రం కార్యరూపం దాల్చడం లేదని తెలిసింది. కానీ బాలినేని ఆలోచన వేరే విధంగా ఉందని అంటున్నారు. అందుకోసమే ఆయన మౌనంగా ఉన్నారని సమాచారం. బాలినేని శ్రీనివాసులు రెడ్డి జనసేనలోనే ఉండి వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. బాలినేని శ్రీనివాసులు రెడ్డి తిరిగి వైసీపీలో చేరేందుకు మాత్రం సుముఖంగా లేరు జనసేనలోనే ఉండి తిరిగి ఒంగోలు నియోజకవర్గం నుంచి 2029 ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారట. బాలినేని శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పటి నుంచే ప్రకాశం జిల్లాను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ఉన్నారు. నాడు పీసీసీ చీఫ్ గా, తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సమీప బంధువు కావడంతో ఆయన చెప్పిందే మాట.. చేసిందే శాసనం అన్నట్లు ఉండేది. నాటి నుంచి 2019 ఎన్నికల వరకూ బాలినేని శ్రీనివాసులు రెడ్డి చెప్పిన వారికే టిక్కెట్లు దక్కేవి. అందుకే బాలినేని అందరు నేతలతో టచ్ లో ఉంటారు. వారు కూడా బాలినేని ప్రాపకం కోసం పాకులాడేవారు. అలాంటిది 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత బాలినేని వైసీపీకి రాజీనామా చేయడం, తర్వాత జనసేనలో చేరిపోవడం ఆశ్చర్యానికి గురి చేశాయి.. 2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తవుతుంది. ప్రస్తుతం ఉన్న రిజర్వ్ డ్ నియోజకవర్గాలు జనరల్ కు మారే అవకాశముంది. ప్రస్తుతం ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల జనార్థన్ కు బాలినేని శ్రీనివాసులు రెడ్డికి మధ్య



పొసగడం లేదు. బాలినేనిని దామచర్ల శత్రువుగానే చూస్తారు. ప్రత్యర్థిగానే పరిగణిస్తానని దామచర్లజనార్థన్ ఓపెన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. జనసేనలో ఉన్న కీలక నేతలు కూడా దామచర్ల జనార్థన్ వెంట ఉన్నారు. దామచర్ల జనార్థన్ సొంత ఊరు కొండపి నియోజకవర్గంలో ఉంది. కొండపి ప్రస్తుతం రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంది. అక్కడ మంత్రి స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ నియోజకవర్గంలో దామచర్ల కుటుంబానికి మంచిపట్టుంది.నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా కొండపి జనరల్ కేటగిరీగా మారితే దామచర్ల జనార్థన్ ను తెలుగుదేశం పార్టీ అక్కడకు పంపే అవకాశముంది. దామచర్ల జనార్థన్ కూడా తనకు ఒంగోలు కంటే కొండపి నియోజకవర్గం సేఫ్ అని ఖచ్చితంగా భావిస్తారని బాలినేని లెక్కలు వేసుకుంటున్నారు. అప్పుడు తాను ఒంగోలు నియోజకవర్గం నుంచి జనసేన నుంచి పోటీ చేస్తే ఖచ్చితంగా గెలుస్తానని బాలినేని శ్రీనివాసులు రెడ్డి భావిస్తున్నారు. అందుకే ప్రస్తుతానికి సైలెంట్ గాఉండాలని జనసేన అధినేత పవన్ కల్యాన్ నుంచి సంకేతాలు రావడంతో ప్రస్తుతం హైదరాబాద్ నుంచి ఒంగోలుకు అప్పుడప్పుడు వచ్చి తన అనుచరులను కలసి చర్చించి వెళుతున్నారు.

# సిద్ధార్థ కౌశల్ రాజీనామా వెనుక

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ సిద్ధార్థ్ కౌశల్ స్వచ్ఛంద పదవి విరమణకు దరఖాస్తు చేశారు. యువ ఐపీఎస్ అధికారి అని కౌశల్ వీఆర్ఎస్ కు దరఖాస్తు చేయడంతో వైసీపీ నేతలు ప్రభుత్వ వేధింపుల కారణంగానే రాజీనామా చేస్తున్నట్లుగా ప్రచారం ప్రారంభించారు. దీంతో సిద్దర్థ కౌశల్ ఓ లేఖ విడుదల చేశారు. స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలనే తన నిర్ణయం వ్యక్తిగత కారణాలు, దీర్ఘకాలిక లక్ష్యాలు, అలాగే కుటుంబ ప్రాధాన్యతల కారణంగా వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నాననిప్రకటించారు. వేధింపులు లేదా ఇతర బలవంతం కారణంగా తన రాజీనామా జరిగిందనే ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు, అలాంటి వాదనలను “నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి” అని ఆయన స్పష్టం చేశారు. సిద్ధార్థ కౌశల్ తన సర్వీసు విషయంలో సంతృప్తిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తన పదవీకాలాన్ని తన జీవితంలో “అత్యంత సంతృప్తికరమైన , సుసంపన్నమైన ప్రయాణం” అని పేర్కొన్నారు. సిద్ధార్థ కౌశల్ 2000 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన సర్వీసులో కేవలం పదిహేనేళ్లు మాత్రమే అయ్యాయి. కృష్ణ, ప్రకాశం వంటి పలు జిల్లాల్లో ఎస్పీగా పని చేస్తున్నారు. ప్రస్తుతం డీజీపీ ఆఫీసులో అడ్మిన్ ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత కూడా ఆయనకు పోస్టింగులు దక్కాయి. ఆయనపై ఎలాంటి



విచారణలు జరగడలేదు. ఆరోపణలు కూడా లేవు. టీడీపీ నేతలు కూడా ఆయనపై ఎలాంటి ఆరోపణలు చేయలేదు. అయితే వైఎస్ఆర్‌సీపీ హయాంలో పలువురు ఐపీఎస్ అధికారులు నిబంధనలను అతిక్రమించి.. టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారని,అలాంటి వారిని వదిలేది లేదని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఏడాది నుంచి చాలా మంది ఐపీఎస్‌లకు పోస్టింగులు దక్కలేదు. ఇంటలిజెన్స్ చీఫ్ గా పని చేసిన సీతారామాంజనేయులు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. సినీ నటి జత్వానీ కేసులో పలువురు ఐపీఎస్‌లు జైలుకు వెళ్లాల్సి ఉండగా.. ప్రభుత్వం చూసీ చూడనట్లుగా వ్యవహరించడంతో వారు ప్రస్తుతానికి బయటే ఉన్నారు. అయితే వారికి పోస్టింగులు లభించలేదు. ఇలాంటి వారి జాబితాలో సిద్ధార్థ కౌశల్ ఎప్పుడూ లేరు. ఐపీఎస్ గా ఆంధ్రప్రదేశ్ లో పని చేయడం కన్నా.. ఢిల్లీలో కుటుంబంతో ఉండాలని.. ఆయన కుటుంబం ఒత్తిడి చేసినట్లుగా చెబుతున్నారు. కార్పొరేట్ సంస్థలో మంచి పోస్టింగ్ లభించడంతో ఆయన వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వానికి, సీనియర్లకు, సహచరులకు, జూనియర్లకు, మరియు తనకు సేవ చేసే అవకాశం ఇచ్చిన ప్రతి పౌరుడికి కృతజ్ఞతలు తెలిపారు. తమ మద్దతుతోనే తాను ఈ స్థితికి చేరినట్టు పేర్కొన్నారు.ముందుకు సాగుతున్న తాను, సమాజానికి కొత్త రీతుల్లో సేవ చేయాలని, కృతజ్ఞత, స్పష్టత, దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని తన సంకల్పాన్ని తెలియజేశారు. సిద్ధార్థ కౌశల్ దాదాపు నెల రోజులుగా విధులకు హాజరుకావడం లేదు. గతంలో కృష్ణా, ప్రకాశం, వైఎస్సార్ జిల్లాల్లో ఎస్పీగా ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించారు. వీఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించిన తరువాత ఢిల్లీలో కార్పొరేట్ కంపెనీలో చేరాలని భావిస్తున్నట్టు టాక్.

## కాకినాడ ప్రతిష్ట పెంచుతా

-మొదటిపేజీ తరువాయి

సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఎస్వీ రంగారావు అంటే తమకెంతో ఇష్టమని తాను సినిమాల్లో మాత్రమే ఆయన నటను చూశానని నిత్యజీవితంలో కూడా ఆయన హీరో లాంటివారని అన్నారు అంతకుముందు ఎస్వీ రంగారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎస్వీ రంగారావు పేరుతో ఉత్తమ అవార్డు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని రాబోవు రోజుల్లో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా రంగారావు సర్కిల్ ని అభివృద్ధి చేయడానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని సానా సతీష్ బాబు ప్రకటించారు కలలకు నిలయమైన కాకినాడను రాబోవు రోజుల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కలలో క్రీడలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామని అన్ని వర్గాల ప్రజల సహకారంతో కాకినాడ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు ప్రకటించారు ఎమ్మెల్సీ రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎస్వీ రంగారావుకు భారతరత్న వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యులు సతీష్ బాబుకి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాపు నాయకులు బసవ ప్రభాకర్ రత్నం రాజా చేతు మాధవరావు శ్రీనివాస్ తిరుమలరావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు పెద్ద ఎత్తున కాపు నేతలు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నేతలు ఎస్వి రంగారావు అభిమానులు పాల్గొన్నారు

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఐటీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయ్‌భాస్కర్‌రెడ్డి

**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకాశం జిల్లాకు చెందిన చిట్యాల విజయ భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గీతం విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విజయ భాస్కర్ రెడ్డి బెంగళూరులో 2010వ సంవత్సరంలో వైఎస్సార్ ఇంటెలెక్చువల్ ఫోరం స్థాపించారు. ఈ ఫోరం ఆధ్వర్యంలో బెంగళూరు, పూణే నగరాల్లో ఐటి ఉద్యోగులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పలు సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహించారు. ప్రతిష్టాత్మక పులివెందుల, కడప ఉపఎన్నికల్లో ఫోరం టీం సభ్యులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపు కోసం కృషి చేశారు. పార్టీ పెట్టక ముందు వైఎస్ జగన్ తలపెట్టిన ఓదార్పు యాత్రలో చురుకుగా పాల్గొన్నారు. అప్పటి నుంచి తాను తన ఉద్యోగ, వ్యాపార బాధ్యతలను నిర్వహిస్తూ తాను ఎంతగానో ఆదర్శంగా తీసుకుని ప్రేరణ పొందిన నాయకుడు వైఎస్ జగన్‌తో సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తన సేవలను అందిస్తూ వస్తున్నారు. అలానే ఇటీవల తన తాత పేరు మీద ఒక ట్రస్ట్ నెలకొల్పి పలువురు బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. తన మండల పరిధిలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. తెలంగాణా రాష్ట్రంలో తాను ఎన్నో ఏళ్లుగా చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలకు గాను ఇటీవల ప్రతిష్టాత్మక సౌత్ ఇండియా సిఎస్ఆర్ అవార్డు అందుకున్నారు. చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషి, వృత్తిపరమైన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీకి చెందిన కీలకమైన రాష్ట్ర ఐటి విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా చిట్యాల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎంతగానో అభిమానించే పార్టీ అధినాయకులు జగన్ అన్న నాయకత్వంలో కీలకంగా పనిచేసే అవకాశం రావడం చాలా అదృష్టం అని తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను రాష్ట్ర విభాగ అధ్యక్షులు, అన్ని స్థాయిలలోని కమిటీ సభ్యులతో కలిసి సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, ముంబయి, పూణే లాంటి వివిధ నగరాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐటి, ఇతర నిపుణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యున్నతికి తన వంతుగా శక్తి వంచనలేకుండా అంకిత భావంతో కృషి చేస్తానని తెలియజేశారు. వైఎస్సార్ స్ఫూర్తిని, ఆశయాలను అనుసరిస్తూ ఈ బృహత్తర బాధ్యతలను అప్పగించిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

## ఎన్నికల్లో అసాధారణంగా ఓటర్లు పెరగడంపై ఈసీకి ఫిర్యాదు చేశాం

ఢిల్లీ: వైఎస్సార్‌సీపీ నేతల బృందం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసింది. ఈ సందర్భంగా గతంలో ఈవీఎంల పనితీరుపై ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ బృందం ఫిర్యాదు చేసింది. దీంతో, ఈ అంశాలపై వివరణ ఇచ్చేందుకు వైఎస్సార్‌సీపీని ఈసీ ఆహ్వానించింది. దీంతో, ఈసీ దృష్టికి పలు కీలక అంశాలను తీసుకెళ్లినట్టు పార్టీ నేతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్ష నేత మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ బెల్లాన్న చంద్రశేఖర్, పార్టీ నేత లోకేష్ రెడ్డిల బృందం గురువారం ఉదయం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీ అయ్యింది. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో చివరి గంటల్లో అకస్మాత్తుగా పోలింగ్ శాతం పెరగడం, అసాధారణంగా ఓటర్లు పెరగడం తదితర అంశాలను ఈసీ దృష్టికి నేతల బృందం తీసుకెళ్లింది. అనంతరం, వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ..‘ ఎన్నికల్లో అసాధారణంగా ఓటర్లు పెరగడంపై ఈసీకి ఫిర్యాదు చేశాం. ఈవీఎంలపై ఉన్న టెక్నికల్ అనుమానాలపై ఈసీకి వివరించాం. గత ఎన్నికల్లో చివరి గంటలో పోలింగ్ శాతంపై వివరణ కోరాం. కేంద్ర ఎన్నికల సంఘం మమ్మల్ని ఆహ్వానించింది. ఓటర్ లిస్టు, పోలింగ్ సరళి తదితరంశాలపై చర్చలు జరిగాయి. 2024 ఎన్నికల్లో ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయి. వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో ఈవీఎంల ఓట్లకు, వీవీప్యాట్లను పోల్చి చూడాలని చెప్పాం. ఈవీఎంలలో బ్యాటరీలపైన కూడా సందేహాలు ఉన్నాయి. ఏపీలో సాయంత్రం 6 గంటల తర్వాత ఎక్కువ నియోజకవర్గాలలో పోలింగ్ శాతం పెరిగింది. ఆరు తర్వాత జరిగిన పోలింగ్‌లో దాదాపు 50 లక్షలు ఓట్లు పోలయ్యాయి. దీనిపై ఎంక్వైరీ చేయాలి. విజయనగరం పార్లమెంట్ ఎన్నికలలో ఈవీఎం ఓట్లు, వీవీప్యాట్ కంపారిజన్ చేయమని కోరాము. కానీ, వీవీప్యాట్ల కంపారిజన్ చేయమని ఈసీ తెగేసి చెప్పింది. సీసీ టీవీ ఫుటేజ్ విడుదల చేయాలని అడిగితే నిరాకరించారు. ఈ వ్యవహారంలో పారదర్శకత లేదు. అందుకే బ్యాలెట్ విధానంలో ఎన్నికలు జరగాలి. రాయచోటిలో ఓటర్ల సంఖ్య చాలా పెరిగింది. బీహార్ తరహాలో ఏపీలో కూడా స్పెషల్ ఇంటెన్సిపై రివిజన్ చేయాలని కోరాము. దానికి ఈసీ ఒప్పుకుంది. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం 38వ పోలింగ్ బూత్‌లో అసెంబ్లీ, పార్లమెంట్‌కు భిన్నమైన పోలింగ్ నమోదు అయ్యింది. వచ్చే ఎన్నికలు బ్యాలెట్ విధానంలో జరగాలి. అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానం అమల్లో ఉంది. ఎన్నికలు పారదర్శకంగా జరగాలంటే బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు జరగాలి’ అని చెప్పుకొచ్చారు.

## పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం

**సీతానగరం:** తూర్పుగోదావరి జిల్లా పురుషోత్తపట్నం పంప్‌హౌస్ మోటార్లను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆన్ చేశారు. అనంతరం గోదావరికి మంత్రి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా రామానాయుడు మీడియాతో మాట్లాడారు. “2014-19 మధ్య తెదేపా హయాంలో జలవనరుల శాఖ కింద రూ.70వేల కోట్లు ఖర్చు చేశాం. పూర్తికాదు అనుకున్న పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం. 2027 నాటికి ప్రాజెక్టు పూర్తిచేసేలా పనులు కొనసాగుతున్నాయి. వరదల్లోనూ పోలవరం పనులు ఆగకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నాం” అని మంత్రి తెలిపారు.

**18 మండలాలకు చేరనున్న గోదావరి జలాలు**

పురుషోత్తపట్నం నుంచి విడుదలైన గోదావరి జలాలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 18 మండలాలకు చేరనున్నాయి. సుమారు లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందనుంది.

## కూటమిలో కుదుపు తప్పదా

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నేతలు అసంతృప్తిగా ఉన్నారని అర్థమవుతుంది. తమను అస్సలు పరిగణనలోకి తీసుకోవడం లేదని భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని గట్టిగా విశ్వసిస్తున్నట్లుంది. కూటమి ధర్మాన్ని సక్రమంగా పాటించలేదన్న అభిప్రాయం ఎక్కువ మందిలో వ్యక్తమవుతుంది. బీజేపీ నేతలు అసహనం బహిరంగ వేదికలపైన కూడా వినిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భర్తీ అయిన నామినేటెడ్ పదవుల విషయంలోనూ బీజేపీకి అన్యాయం జరుగుతుందని, అదేమంటే తమను తక్కువ

# తల్లికి వందనం మా ఇంట్లో పిల్లలందరికీ అందింది





**4వేలు పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్న పెద్ద కొడుకు చంద్రబాబు**

**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో ప్రజలు**

**పార్టీలు చూసి పథకాలు ఇచ్చే ప్రభుత్వం కాదు ఇది.. పరిటాల సునీత**

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 3 :** రాప్తాడు నియోజకవర్గం లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం శాసనసభ్యురాలు పరిటాల సునీత కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుంది పరిటాల సునీతను ప్రజలు ఘనంగా ఇళ్లల్లోకి ఆహ్వానిస్తున్నారు. మేడం మా ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం అందింది.. నాకు 1వ తేదిన ఇంటి వద్దకే 4వేల రూపాయలు పింఛన్ అందించి పెద్ద కొడుకులా ఆదుకుంటున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు.. ఇదీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఎదురవుతున్న అనుభవాలు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 2వ రోజు ఆమె అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల బీ.సీ.కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రతి ఇంటి వద్ద ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ ఆహ్వానించారు. ఎమ్మెల్యే సునీత పథకాల పేర్లు చదువుతూ ఇందులో ఏవి వచ్చాయి.. ఏవి రాలేదు.. రాకపోతే దానికి కారణాలు ఏంటన్నది వివరిస్తూ ముందుకు సాగారు. దాదాపు అన్ని చోట్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాల మీద సంతృప్తి కనిపించింది. అయితే గత ప్రభుత్వంలో తొలిగించిన పింఛన్లు, రేషన్ కార్డుల గురించి పలువురు ప్రస్తావించారు. వీటిన్నింటినీ రాసుకుని కచ్చితంగా త్వరలోనే మీకు పింఛన్లు, రేషన్ కార్డులకు అనుబంధంగా వచ్చే పథకాలన్నీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంతో పాటు గ్రామంలో సచివాలయం వద్ద రైతులకు కందులు పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా కందులు అందజేస్తోందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క రైతు వేరుసెనగకు అంతర పంటగా లేదా పూర్తి స్థాయిలో కంది సాగు చేసుకోవాలన్నారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అలాగే గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏఎన్ఎం వారికి అందుబాటులో ఉంటూ సూచనలు చేయాలన్నారు. మరోవైపు గ్రామంలోని పాఠశాలలో పిల్లలకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాల పై అంతటా సంతోషం కనిపిస్తోందన్నారు. గ్రామస్థులు తెలిపిన వాటర్ ట్యాంక్ తో పాటు ఇతర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పార్టీలు చూసి పథకాలు అమలు చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నారన్నారు. వైసీపీ పార్టీ పేరు చెప్పి వితంతువులకు కూడా పింఛన్లు రాకుండా చేశారన్నారు. త్వరలోనే వీరందరికీ న్యాయం చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న బూత్ ఇన్ ఛార్జిలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలు వివరించడంతో పాటు వారి సమస్యలు కూడా తెలుసుకోవాలన్నారు. అవన్నీ తమ దృష్టికి తీసుకొస్తే.. కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుకున్న ప్రకారం ప్రతి ఇంటి స్పందన తెలిసే విధంగా యాప్ లో అప్ లోడ్ చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ఏడాదిగా దళిత సామాజికవర్గంపై దాడులు





**ఈనెల 15 నుంచి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించండి**

**వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**

**అంకుశం న్యూస్ అనంతపురం, జూలై 3 :**కూటమి ప్రభుత్వంపై సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు అధ్యక్షతన ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత సామాజిక వర్గంపై దాడులు అధికమయ్యాయని అన్నారు. పార్టీలో ఎవరికైనా విభేధాలు ఉంటే పక్కన పెట్టి క్షేత్రస్థాయి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళితులకు పెద్దపీట వేశారన్నారు. దళిత మహిళను హోంమంత్రిని చేశారని గుర్తు చేశారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీల సంక్షేమం కోసం ఏకంగా రూ.70 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దేశ చరిత్రలో "నా ఎస్సీ, నా ఎస్టీ" అంటూ దళితులను అక్కున చేర్చుకున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. వైఎస్ జగన్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామన్నారు. డిబీటీ, నాన్ డీబీటీ కింద ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. దళితులను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేశామన్నారు. రాజకీయ, సామాజిక న్యాయం చేశామని తెలిపారు. పేదల పిల్లలు కూడా ఉన్నత చదువులు అభ్యసించేలా చేశామన్నారు. పోటీ ప్రపంచంలో రాణించేలా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం ప్రారంభిస్తే అప్పటి ప్రతిపక్ష నేతలు వ్యతికించిన విషయాన్ని గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పరితపించిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా విజయవాడలో 205 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు అధికమయ్యాయని, అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్సీ విభాగం ముందుండాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దళితులు, గిరిజనులు పట్టుకొమ్మలని అన్నారు. దళితుల సమస్యలపైనే కాకుండా గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలను కూడా వెలుగులోకి తీసుకురావాలని తెలిపారు. రానున్న రోజుల్లో మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ సెల్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మరో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, ఆ ఎన్నికల్లో వైసీపీ సత్తా ఏమిటో చూపించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయకుండా చేయడం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలపై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. . అనంతరం ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని సంక్షేమం రాష్ట్రంలో అమలు అవుతుంది

**ఎంపీ కేశినేని శివనాథ్**

**రెండో రోజు సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్**

**ఎంపీ కేశినేని శివనాథ్ కు ఘన స్వాగతం పలికిన కంచికచర్ల ప్రజలు, టిడిపి శ్రేణులు**





**అంకుశం న్యూస్ విజయవాడ జులై 3:** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది కాలంలోనే రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అమలు చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రెండవ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ నందిగామ నియోజకవర్గం, కంచికచర్ల మోడల్ కాలనీలో గురువారం నిర్వహించారు. నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్య బోస్, టిడిపి కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, టిడిపి కంచికచర్ల పట్టణ అధ్యక్షుడు వేమా వెంకటరావు నందిగామ టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాములతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం ఎంపీ కేశినేని శివనాథ్ కి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తం చేశారు. మోడల్ కాలనీలో వాటర్ ట్యాంక్ లేక తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బంది ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి రాగా..త్వరలో వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రారంభోత్సవం చేయటానికి వస్తానని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజల సంతృప్తే ముఖ్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆనందంగా వుందన్నారు. గత ఏడాది కాలంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం, ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ అందుతున్నాయా లేదా, సంక్షేమ పథకాల అమల్లో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు వున్నాయా అనే విషయాలు స్వయంగా పరిశీలించి, ఆ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం రూపొందించారని తెలిపారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి రాగానే రూ.3 వేలుగా పెన్షన్ ను వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేలు అందిస్తున్నామని.. .దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలు, పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు అందిస్తూ వారి కళ్లలో సీఎం చంద్రబాబు నాయుడు ఆనందం నింపుతున్నారన్నారు. గత ప్రభుత్వం పేదలకు రూ.5లకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసివేస్తే...సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించినట్లు తెలిపారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో , జిల్లా ఐ.టి.డి.పి అధ్యక్షుడు చిరుమామిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## శాంతినారాయణకు ప్రతిభా పురస్కారం

**పలు సాహితీ సంస్థల శుభాకాంక్షలు**



**అంకుశం న్యూస్ అనంతపురము, జూలై 3 :** ప్రసిద్ధ నవలా కథా రచయిత, కవి, కాలమిస్టు, సాహిత్య సేవకుడు డా. శాంతి నారాయణకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2023 వ సంవత్సరానికి నవలా/కథా విభాగంలో ప్రతిభా పురస్కారం ప్రకటించింది. ఈసందర్భంగా డా శాంతి నారాయణకు శ్రీశ్రీ కళావేదిక, అభ్యుదయ రచయితల సంఘం, సాహిత్య భారతి, ఉమ్మడిశెట్టి సాహిత్య ట్రస్ట్, జిల్లా రచయితల సంఘం, తెలుగు వెలుగు, సాహిత్య భారతి, స్పందన అనంతకవుల వేదిక, సాహితీ స్రవంతి, మానవత, అనంత సాహితీ ప్రస్థానం ట్రస్ట్, ఉమరాలీషా సాహిత్య సంస్థ, తెలుగు భాషా సంరక్షణ సమితి, తపన సాహిత్య వేదిక మొదలైన సాహితీ సాంస్కృతిక సామాజిక సంఘాలు శుభాకాంక్షలు చెప్పాయి. డా. శాంతి నారాయణ దాదాపు 70 కథానికలు, నాలుగు నవలలు రచించారు. రెండు సంపుటాలు కవిత్వం రాశారు. నాగలకట్ట సుద్దులు రెండు సంపుటాలు ప్రచురించారు. అనంతపురం జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా అద్భుతంగా పనిచేశారు. విమలాశాంతి సాహితీ సామాజిక సామాజిక సేవాసమితి ద్వారా రచయితలకు పురస్కారాలను, సీనియర్ రచయితలకు జీవిత సాఫల్య పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్-**



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి- జూలై 3:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రజలు ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని క్షయ వ్యాధి గ్రస్తులతో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టిక ఆహార పదార్థాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో 1172 మంది టీబీ పేషెంట్లు చికిత్స పొందుతున్నారని అన్నారు. వారికి జిల్లాలో గల రెండు కంపెనీల సహకారంతో పౌష్టికాహారం ఆరు నెలల చొప్పున అందించనున్నారు. ప్రతి పేషంటు పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు కూడా తీసుకోవాలని అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. తొలుత జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ క్షయ వ్యాధి రోగులకు 1 కేజీ కంది బేడలు, 1 కేజీ రాగి పిండి, 1 కేజీ గోధుమపిండి, 1 కేజీ శెనగపిండి, 1 కేజీ వేరుశెనగ నూనె, 30 కోడిగుడ్లు, 250 గ్రాముల చిక్కి బర్ఫీలు, 1 కేజీ శనగలు, 8 రకాల పౌష్టికాహార పదార్థాల కిట్టును క్షయ వ్యాధి గ్రస్తులకు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్పాన్సర్స్ సింగ్వా కంపెనీ ప్రతినిధులు శ్రీరాములు, ఏజీ అండ్ పి కంపెనీ ఆదిత్య, డిఎస్ఓ వంశీకృష్ణ, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మధుసూదన్, డి ఎల్ ఏ టి ఓ డాక్టర్ ఎస్ ఏ సునీల్ కుమార్, ఎం ఓ డి టి సి డాక్టర్ గాయత్రి, టీ బి సిబ్బంది మరియు టీబి పేషెంట్స్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25,31,000/- విలువ కలిగిన చెక్స్ ను 16 మంది పెషేంట్స్ కు అందచేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 03:** ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక మంది అనారోగ్యనికి గురైన వారికి వైద్య ఖర్చు నిమిత్తం సహాయం అందజేయడం జరుగుతుంది.గతంలో తెలుగుదేశం ప్రభుత్వం నందమూరి తారకరామారావు హయాంలో, తర్వాత కాంగ్రెస్ హయంలో కూడా ఈ పథకాన్ని అమలులో వుంది,తర్వాత చంద్రబాబు బాబు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నుండి ముఖ్యమంత్రి సహాయనిధి అమలు చెయ్యడం జరిగింది. కానీ 2019 నుండి 2024 మాత్రం చాలా పెద్ద ఎత్తున సంక్షేమం అందించమని గొప్పలు చెప్పుకున్న ఈ కార్యక్రమాన్ని చేపట్టలేదు. అలాగే ఎవరైతే పేదలు ఇబ్బందులలో వున్నారో, వారాందరూ ఏద్దెయితే అనారోగ్యనికి సంబంధించి చికిత్సకు సంబంధించి ఎంతో కొంత సహకారంగా ఉండాలి అని ఆరోజు ముఖ్యమంత్రి సహాయక నిధి ని ప్రారంభించడం జరిగింది. అలాగే 2014-19లో అనపర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి దాదాపుగా 12 కోట్ల రూపాయలతో మంజూరు చేయించడం జరిగింది.కానీ 2019 - 2024 ముఖ్యమంత్రి సహాయక నిధి పథకం దాదాపుగా పడకేసిన పరిస్థితి ఏదో అతి కొద్ది మందికి సహాయం అందించడం జరిగింది.గత ప్రభుత్వం హయాంలో అత్యద్భుతంగా సంక్షేమం చేశామని చెప్పుకునే పార్టీ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ఎందుకు అమలు చేయలేదనిఅడుగుతున్నాను.మరల ఇవాళ కూటమి బ్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 350 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు వైద్య నిమిత్తం అందించడం జరుగుతుంది. ముఖ్యంగా అనపర్తి నియోజకవర్గంలో కూడా ఈరోజు దాదాపుగా 25 లక్షల రూపాయలు సహాయక నిధి పథకం కింద 16 మందికి చెక్కులు గాని,ఎల్ఓసి గాని అందించడం జరిగింది. ఈ సంవత్సర కాలంలో కూడా దాదాపుగా 55 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు అందించడం జరిగింది .ఏదైతే పేదలు వైద్యం నిమిత్తం పెద్ద ఎత్తున ఖర్చు చేసారో వాటిని తగ్గించాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీని ద్వారా ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. సంక్షేమం అనేది నందమూరి తారక రామారావు మొదలు పెట్టడం జరిగింది.ఇవాళ కేంద్ర ప్రభుత్వం కూడా ముఖ్యంగా పేదలకి వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్ళడం జరుగుతుంది.వీటన్నిటికి అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల నాయకులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధితోపాటు ప్రజా సమస్యలపై దృష్టి

## -ఎంపీడీఓ బి.విజయలక్ష్మి



**రాప్తాడు, అంకుశం న్యూస్ జులై 3:** మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి సూచించారు. ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం జరుగగా ముఖ్యఅతిథిగా జడ్పిటిసి పసుపుల హేమావతి హాజరయ్యారు. వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కారం ఇస్తామని తహశీల్దార్ పి.విజయకుమారి తెలిపారు. ఈనెలలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని... రైతులు సాగు చేసే పంటలకు ఆర్ఎస్కే సిబ్బంది సలహాలు, ఇస్తారని ఏఓ కృష్ణచైతన్య తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద సబ్సిడీతో వివిధ రకాల పంటలు సాగు చేసుకునేందుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఓ సావిత్రి తెలిపారు. వర్షాకాలం సీజన్ కావడంతో గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని అదేవిధంగా జనాభా నిష్పత్తిని పెంచేందుకు చర్యలు చేపడతామని డాక్టర్ శివకృష్ణ అన్నారు. అంగన్వాడీల బలోపేతానికి శ్రీకారం చుట్టామని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్న అన్నారు. డిఆర్డిఏ ద్వారా మహిళ స్వయం ఉపాధి కోసం ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం సునీత కోరారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా రాప్తాడులో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని ఏఈ శివప్రసాద్ తెలిపారు. మైనారిటీ కాలనీలో వర్షం వచ్చినప్పుడు నీరు కింది ప్రాంతానికి వెళ్లకుండా కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమించారని సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ సాకే తిరుపాల్ కోరారు. మండలంలో చాలా గ్రామాలకు విద్యుత్తు లైన్మెన్లు లేరని తక్షణమే నియమించాలని ఎంపీటీసీ జాఫర్ కోరారు. కార్యక్రమంలో సర్పంచులు శీనయ్య, ఉజ్జినప్ప, నరేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్త

**మేయర్ వసీంకు అర్బన్ టీడీపీ నేతల హెచ్చరిక**




**అంకుశం న్యూస్ అనంతపురం జులై 3:** ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురించి మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు మేయర్ వసీంని హెచ్చరించారు. బుధవారం రోజు మేయర్ వసీం చేసిన వ్యాఖ్యల మీద టీడీపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. అర్బన్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, కార్పోరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ రాజారావులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ బుద్ధి లేని పనులు చేస్తున్నాడు కాబట్టే ఆయనకు బుద్ధి లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపెట్టిపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలో మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఇలాంటి సమయంలో రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో లాంటి కార్యక్రమాలు పెడితే ఎవరైనా ఇలాగే మాట్లాడుతారన్నారు. మీరు చెప్పినట్టుగా ఐదేళ్లలో మీరు అంత మంచి చేసి ఉంటే ఎందుకు 11సీట్లకు పరిమితం చేస్తారని ప్రశ్నించారు. వసీం మేయర్ గా ఎన్నికై నాలుగేళ్లు గడిచినా ఇంకా ఆయన అంకుల్ అనంత వెంకట్రామిరెడ్డి ఫోబియా నుంచి బయటకు రావడం లేదన్నారు. పైగా వైసీపీకి కనీసం ప్రతిపక్షం కూడా లేదన్న సంగతి తెలుసుకోవడం లేదన్నారు. మీరు అధికారంలో ఉండగా ఏ ఒక్కరికీ మంచి చేయలేదు కాబట్టే ప్రజలు మాకు అధికారం ఇచ్చారన్నారు. మరీ ముఖ్యంగా మీ అంకుల్ తో పాటు మీరు చేసిన అవినీతికి చెంపపెట్టులా అర్బన్ నియోజకవర్గంలో ప్రజలు తీర్పునిచ్చారన్నారు. గతంలో ఎవరికీ రానంత మెజార్టీతో దగ్గుపాటి ప్రసాద్ ను గెలిపించారన్నారు. ప్రజలు ఆయనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏడాది కాలంలోనే మార్పు ఎలా ఉంటుందో చూపించారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 118కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. పార్టీలు చూడకుండా, రాజకీయాలు చేయకుండా నగరంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. మా పార్టీ కక్ష సాధింపులకు పాల్పడితే వైసీపీ నాయకులు ఇంత స్వేచ్ఛగా బయట ఎలా తిరుగుతున్నారు అన్నారు. ఇప్పటికే మీరు నగరపాలక సంస్థలో అవినీతి గురించి విచారణ జరుగుతోందని.. మీతో పాటు అనంత వెంకట్రామిరెడ్డి కూడా దీని నుంచి తప్పించుకోలేరన్నారు. మీలాగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎదిపడితే అది మాట్లాడరని.. ఆయన వాస్తవాలు ఉంటేనే మాట్లాడుతారన్నారు. ఇప్పటికైనా మేయర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టీడీపీ నాయకులు సూచించారు.

## స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి పాఠశాల శ్రీ పాండురంగ విద్యాలయం మూత




**అంకుశం ప్రతినిధిగుంటూరు, జూలై3:** స్వాతంత్ర్యోద్యమ కాలం లో.....1938 సంవత్సరం లో గుంటూరు 6/5 బ్రాడీపేట లో దివంగత కొండపాలూరి లక్ష్మీనరసింహారావు స్థాపించిన ఎయిడెడ్ పాఠశాల శ్రీ పాండురంగ విద్యాలయం మూతపడింది. గడచిన 87 ఏళ్ల కాలంలో ఈ పాఠశాల వేలాది మంది బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దింది. వయో వృద్ధ భారంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగలేక......అన్నింటిమించి తగినంత మంది విద్యార్థులు లేక ప్రస్తుతం ఉన్న సిబ్బంది.. విద్యార్థులను విద్యాశాఖ కు అప్పగించడం జరిగిందని పాఠశాల కరెస్పాండెంట్ మేనేజర్ కె ఎస్ బి తిలక్ తెలిపారు.వీరు గతంలో 20 ఏళ్ల పాటు ఆంధ్రపత్రిక లో సబ్ ఎడిటర్ గా పని చేశారని వీరి మేనమామ భద్రరాజు కృష్ణమూర్తి హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ లో సుదీర్ఘ కాలం వైస్ ఛాన్సలర్ గా పని చేశారని ఆ విద్యాసంస్థ తో నాలుగు దశాబ్దాలు పైగా సాన్నిహిత్యం కల్గిన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. ఆంధ్రపత్రిక లో పనిచేస్తూనే 1984 - 86 మధ్య కాలంలో ప్రకాశం జిల్లా మొగిలిచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ లో తెలుగు పండిట్ గా పని చేసిన తనకు ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ విద్యా సంస్థల పని తీరు, స్థితిగతులు తనకు బాగా తెలుసని ఈ సందర్భంగా నిమ్మరాజు తెలిపారు. ప్రస్తుత పోటీతత్వాన్ని ఎదుర్కోలేక క్రమేణ మూతబడుతున్నాయని అన్నారు. ప్రధానంగా ఏళ్ల తరబడి సిబ్బంది ఖాళీల భర్తీ లేకపోగా కనీసం మెయింటెనన్స్ ఖర్చులు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారు

**ఇప్పటిలో ఎన్నికలు లేకున్న ప్రజల్లోకి వెళ్తున్నామంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ అభివృద్ధే మంత్రి సవిత**





**అంకుశం న్యూస్ పెనుగొండ జులై 3:** శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో.. సోమందేపల్లి మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు,ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ ఏడాది పాలన ఏ విధంగా ఉందో ప్రజలను అడిగి స్వయంగా తెలుసుకున్నారు,వారితో స్వయంగా మాట్లాడిన మంత్రి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయా,లేకపోతే అవి రాకపోవడానికి కారాణాలు తెలుసుకుని వెంటనే వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ప్రజలు కూడా ప్రభుత్వ పరిపాలన పట్ల ఆనందంగా ఉన్నామని తెలియజేసారు,అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి ఇప్పటిలో ఎన్నికలు లేకున్న కూడా,ప్రజల్లోకి రావాల్సిన అవసరం లేకున్న కూడా,మా నాయకుడు చంద్రబాబునాయుడు ప్రభుత్వ పరిపాలనపట్ల అభిప్రాయాలు తెలుసుకోవాలి ఆదేశించడంతో ప్రజల్లోకి వచ్చాము.గతంలో వైసిపి అధికారంలోకి రాగానే ప్రజలను గాలికి వదిలేసారు,గాల్లోనే తిరిగారు,మ్యానిఫెస్టో రీకాలింగ్ పేరురనా వారి ఉనికి చాటుకోవడానికి జగన్ ప్రయత్నిస్తున్నాడు,శవ రాజకీయాలు చేయడం జగన్ కు పరిపాటే అన్నారు.వైసీపీ పాలనలో దెబ్బతిన్న రాష్టాన్ని ఏడాదిలోనే గాడిన పెట్టాం .అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారు .ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం.జగన్ గత ఐదేళ్ల పాలనలో జగన్ చేసిన ఒకే ఒక్క పని ప్రజలను మోసం చేయడం మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండలం కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన సానా సతీష్ బాబు

**పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**

**సానా సతీష్ బాబు రాజ్యసభ సభ్యులు**





**అంకుశం ప్రతినిధి కాకినాడ జూలై 3:** పేద ప్రజల ఆరోగ్యం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతారని వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మరి కొంతమంది పేదలకు ఉపయోగపడుతుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు కాకినాడలోని సానా సతీష్ బాబు కార్యాలయంలో కాకినాడ ప్రజలకు కొంతమందికి సీఎం సహాయ నిధి చెక్కులను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అందజేశారు ఈ సందర్భంగా సానా సతీష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి రోజు నుండే సామాజిక న్యాయం ఆర్థిక సమానత్వం ప్రజల జీవితాల్లో గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సానా సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి తలసీమియా కిడ్నీ కాలేయం వంటి బాధపడుతున్న వారికి ప్రతినెలా ప్రత్యేక పెన్షన్లు ఇవ్వడం జరుగుతున్నదని అంతేకాకుండా వారు గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని సానా సతీష్ బాబు అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు తోట నవీన్ వెంకటేశ్వరరావు కార్యాలయం ఇంచార్జ్ మేక లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## ఆర్డీటీ కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి..

**ఆర్డిటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి**



**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం జులై 3:** ఆర్డీటీని కాపాడుకోవడానికి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి పిలుపునిచ్చారు. గురువారం కళ్యాణ్ దుర్గం పట్టణ సమీపంలోని అక్కమాంబ దేవాలయంలో వివిధ ప్రజా,కుల సంఘాల నాయకులు ఆర్డీటీ లబ్ధిదారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ముఖ్యఅతిథిగా హాజరైన సాకే హరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ నిధులు రాకుండా అడ్డుకోవడం చాలా అన్యాయమన్నారు. పేద ప్రజలకు ఆర్డీటీ చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేని విధంగా ఉన్నాయన్నారు. పాదర్ విన్సెంట్ ఫెర్రర్ గొప్ప మానవత్వంతో జీవితకాలం సేవలు అందించారని అలాంటి ఆర్డీటీ పేదలకు దూరమవుతుందంటే జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా కదిలి వచ్చి ఆర్డీటీని రక్షించుకుందామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ వెంటనే చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు .ఇప్పటికే వివిధ రకాల రూపాలలో ఆర్డీటీ రక్షణ కోసం పోరాటాలు చేశామని త్వరలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు చేయడానికి కమిటీలు వేస్తున్నామన్నారు. అందులో భాగంగానే కళ్యాణ్ దుర్గం పరిధిలోని అన్ని మండలాల్లో అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నామన్నారు. సమావేశంలో వైబి ఓబయ్య.ఎక్స్ జెడ్పిటిసి కొల్లాపురప్ప. ఎమ్మార్పీఎస్ ఆక్కులప్ప. సర్పంచ్ మల్లి పల్లి నారాయణ.ఎమ్మెస్ హనుమంత రాయుడు.నిజవల్లి బాబు.లింగప్ప.చెలిమప్ప. సీబీటీలు మహిళలు పాల్గొన్నారు.

## కాశీ అన్నపూర్ణా దేవి సేవా సంస్థ ద్వారా శ్రీదేవి కి ఆర్థిక సహాయం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 03:** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్న లక్ష్యంగా జూలై నెలలో శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి సేవా సంస్థ ద్వారా మొదటి ఆర్థిక సహాయం అనపర్తి కి చెందిన మండ శ్రీదేవి (వయస్సు 50)కి షుగర్ పెరిగిపోయి మోకాలి కింది వరకు ఒక కాలు తీసేసారు. ప్రతీ రోజు వైద్యానికి, మందులకు చాలా ఖర్చు అవుతుంది. సొంత ఇల్లు కూడా లేక అద్దె ఇంట్లో ఉంటూ చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక రైస్ మిల్లులో పని చేసుకునే శ్రీదేవి భర్తకి అంత ఆర్థిక స్థోమత లేక శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ ను సహాయం కోరగా ఈరోజు అనపర్తి లో శ్రీదేవి ఇంటికి వెళ్ళి సంస్థ సభ్యులు చేతులు మీదుగా “12,000 రూపాయలు“ ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. (సంస్థ నుండి 10,000 సంస్థ సభ్యులు ఒకరు (రాజోలు )1000,పడాల సోమిరెడ్డి 500,కుడుపూడి చంద్రశేఖర్ (అడ్వకేట్ )500 మొత్తం 12,000 రూపాయలు ) సమకూర్చారు.

## ప్రజలలో పాజిటివ్ రెస్పాన్స్ పెరిగేలా పనితీరు ఉండాలి

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి**



**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 03:** అనంతపురం జిల్లాలోని ప్రతి శాఖ వారు ప్రజలకు అందిస్తున్న సేవలు వారి సంతృప్తి మేరకు ఉండేలా చిత్తశుద్ధితో చేపట్టాలని, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజా స్పందన సమీక్ష ఉన్నత స్థాయిలో సమీక్షిస్తున్నారని, అన్ని శాఖల వారు సదరు అంశానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ నుండి డిఆర్డీఏ, సివిల్ సప్లైస్, వైద్య ఆరోగ్య, ఏపీఎస్ఆర్టీసీ, మున్సిపాలిటీ, ల్యాండ్ అండ్ సర్వే,అన్న క్యాంటీన్స్, విద్యుత్ తదితర సంబంధిత శాఖల పనితీరుకు సంబంధించి ఐ వి ఆర్ ఎస్ ప్రశ్నల అనాలసిస్ సర్వేపై గురువారం జూమ్ కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించి ఐ వి ఆర్ఎస్ అనాలిస్ సర్వే సంబంధించి పిపిటి తయారు చేయాలని సంబంధించిన శాఖ అధికారులు ఆదేశించారు. శాఖల కు సంబంధించి ప్రజలలో మరింత సంతృప్త స్థాయి మరియు పాజిటివ్ రెస్పాన్స్ పెరగడానికి అధికారులు మరింత బాధ్యతతో పని చేయాలన్నారు.